

కేజీబీవీ నూతన కళాశాల భవనం ప్రారంభం

మహమ్మదాబాద్ : మండల కేంద్రం మహమ్మదాబాద్ లో కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల నూతన భవనం స్థానిక ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పదవ తరగతి వరకు కేజీబీవీ ఉండగా ఈ సంవత్సరమే దానికి అదనంగా జూనియర్ కళాశాలను ప్రారంభించగా ఇన్నాళ్లు పాత భవనంలోని తరగతులు కొనసాగిస్తూ వచ్చారు. తద్వారా విద్యార్థినీలకు అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే భవన నిర్మాణం పూర్తి చేసి ఈరోజు ప్రారంభించారని, కాబట్టి తమ సమస్యలపై దృష్టి పెట్టకుండా చదువుపై దృష్టి పెట్టి మంచి ఫలితాలు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జడ్పీటీసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ మాధవి రాజ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, డిసిడిఓ పల్లవి, ఎంఈఓ వెంకటయ్య, స్థానిక సర్పంచ్ పార్వతమ్మ రాజేశ్వర్, కేజీబీవీ ఎస్ ఓ లక్ష్మీబాయి ఆయా గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీని పరిశీలన

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని నాయన పల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ చెన్నారెడ్డి మంగళవారం వన నర్సరీని పరిశీలించారు. నర్సరీలో నాణ్యమైన మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విత్తనాలు సేకరించి మొక్కలు పెంచాలని సూచించారు. నీటిని సరైన టైంలో మొక్కలకు అందించినట్లయితే జూన్ నాటికి నాణ్యమైన మొక్కలు పెరుగుతాయని సూచించారు. అనంతరం నర్సరీలో పనిచేస్తున్న సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

చలి.. ప్రులి

- చలితో వణుకుతున్న 'పాలమూరు'
- 12 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు
- నదులు, నల్లమల నుండి చల్లని గాలులు
- మరో రెండు రోజులపాటు ఇదే పరిస్థితి
- మంచం పడుతున్న చిన్నారులు వృద్ధులు
- అటవీ ప్రాంత ఆదివాసీలు
- రబీ పంటలపై ప్రభావం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జిల్లాలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. నల్లమలతో పాటు నదులు, రిజర్వాయర్ల సమీపంలో 12 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మైదాన ప్రాంతమైన పాలమూరు ,నారాయణపేట జిల్లాలో 20 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద



య్యాయి. ప్రధానంగా ఉమ్మడి జిల్లా భౌతిక పరిస్థితుల ఆధారంగా చలి తీవ్రత అధికంగా ఉంది. ముఖ్యంగా తూర్పున విస్తరించి ఉన్న నల్లమల నుంచి చల్లటి గాలులు వీస్తున్నాయి. ముఖ్యంగా అమ్రాబాద్, అచ్చంపేట, బల్మూరు, లింగాల, కొల్లాపూర్ వనపర్తి ప్రాంతాలలో చలి తీవ్రత అధికంగా ఉంది. వేసవిలోనే నల్లమలలో 30 డిగ్రీల ఉష్ణోగ్రతలకు మించి నమోదు కాదు. తాజాగా రాష్ట్రవ్యాప్తంగా అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక నల్లమలలో 12 డిగ్రీలకు చేరింది. ఉమ్మడి జిల్లాలో 25 డిగ్రీలకు తగ్గింది. తుంగబద్ర, కృష్ణానది పరివాహక ప్రాంత మైన వనపర్తి, గద్వాల జిల్లాలు చలికి వణికి పోతున్నాయి. పడిపోయిన ఉష్ణోగ్రతల వల్ల ప్రధానంగా నల్లమల అటవీ ప్రాంతంలో ఉండే చెంచులు, గిరిజనులు వణికిపోతున్నారు. వీరి చర్మం కలిమి పోతుంది. వీరికి చర్మ వాధులు, ఉబ్బసం, అస్తామాతో పాటు చంటిపిల్లలకు న్యూమోనియా వాధులు సోకుతున్నాయి. దీంతో బయటకు రావాలంటేనే జనం వణికిపోతున్నారు.

ప్రంటలపై ప్రభావం

జిల్లాలో చలి తీవ్రత పెరగడంతో దీని ప్రభావం పంటలపై తీవ్రంగా పడుతోంది. ముఖ్యంగా మామిడి తోటలు పూత వచ్చే సమయం ఇది. ఈ సమయంలో మంచుతో పాటు చలికి పూత రాలిపోయే అవకాశాలు ఉన్నాయి. మరో వారం రోజులు ఇలాగే చలి ఉంటే మామిడి పంట ఆశించిన స్థాయిలో దిగుబడి వచ్చే అవకాశాలు లేవని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక రబీలో సాగు చేసిన వరి నారు మళ్ల సైతం చలికి మాడిపోతున్నాయి. మామిడితో పాటు వరి పంటలకు తగు జాగ్రతలు తీసుకోవాలని రైతులకు సలహాలు ,సూచనలు ఇస్తున్నారు.

చలికి నల్లమలలో ఉండలేకపోతున్నాం.

పెంట నల్లమల అచ్చంపేట జిల్లా వానకైనా.. చలికైనా వణికిపోతున్నాం. మాకు ఎవరూ... సహకరించడం లేదు. ఐటీడీఏ ఉన్నా లేనట్లే. అధికారులు సంబరాలకు తప్ప ఆదుకోవడం లేదు. మాకు కేంద్రం ప్రత్యేక నిధుల ద్వారా ఇళ్లను నిర్మించి ఇవ్వాలి. లేనిచో మాబిడ్డలు బతికి బట్ట కట్టం కష్టం.

లింగయ్య, చెంచు, అప్పాపూర్

పడిపోయిన ఉష్ణోగ్రతలతో పాలమూరు వణికిపోతోంది.అత్యల్పంగా 12 డిగ్రీలు, గరిష్టంగా 30 డిగ్రీల మధ్య ఉష్ణోగతలు నమోదయ్యాయి.ఒక వైపు కృష్ణ, తుంగ బద్ర నదులు తుర్పున నల్లమల అటవీ ప్రాంతం ఉండటంతో జిల్లాకు చలి తీవ్రత పెరిగింది. సమశీతల ఉష్ణోగ్రతలు ఉండే మన జిల్లా పడిపోయిన ఉష్ణోగ్రతలతో తల్లడిల్లుతోంది.మరో రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతలు ఇలాగే ఉంటాయన్న వాతావరణ శాఖ సమాచారంతో జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు.ముఖ్యంగా చిన్నారులు, వృద్దులు మంచం పడుతున్నారు. మరో వారం రోజుల పాటు ఇలాగే ఉంటే మనుషులతో పాటు మామిడి రబీ పంటలు తీవ్రంగా నష్టపోయే అవకాశాలు ఉన్నాయిని వ్యవసాయ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పత్రికలు ప్రజల పక్షాన నిలబడాలి :ఎంపీపీ

నవతెలంగాణ -హన్వాడ



సమాజంలో పత్రికలు ప్రజల పక్షాన నిలబడి నిరంతరం సమస్యలను వెలికి తీయాలని ఎంపీపీ బాలరాజ్ రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ రమణారెడ్డి సూచించారు మంగళవారం ఎంపీడీవో కార్యాలయం లో నవ తెలంగాణ 2023 క్యాలెండరు ఎంపీపీ బాలరాజ్ జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రమణారెడ్డి ఎంపీడీవో ధనుంజయ గౌడ్ తో పాటు ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇబ్రహీంబాద్ సర్పంచ్ వసంత శ్రీనివాసులు తిరుమలగిరి మాజీ సర్పంచ్ పి బాలకృష్ణయ్య, హన్వాడ ఉప సర్పంచ్ గంగపురి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య ,కోఆప్షన్ మెంబర్ మన్నాన్ పెద్దదర్ పల్లి సర్పంచ్ వెంకన్న, సూపర్డెంట్ కృష్ణాజిరావు, వేణు పాల్గొన్నారు

కళ్యాణ లక్ష్మి చెక్కులందజేత

నవతెలంగాణ-గండీడ్ మహమ్మదాబాద్

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉమ్మడి గండీడ్ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల కుటుంబాలకు టీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని ప్రభుత్వం చేస్తున్నటువంటి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చంద్రకళ ,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్ ఎమ్మార్వో జ్యోతి మహమ్మదాబాద్ ,ఎమ్మార్వో ఆంజనేయులు, ఎంపీడీవో రూపేందర్ రెడ్డి ,సింగల్ విండోడ్ చైర్మన్ శీను బాబు, కో ఆప్షన్ నెంబర్ సలీం,వివిధ గ్రామాల సర్పంచులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ- మిడ్జిల్



ఈ నెల 14 13 తేదీలలో హైదరాబాదులో నిర్వహిస్తున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఆర్ నర్సింలు, ప్రధాన కార్యదర్శి సి వెంకటయ్య అన్నారు. మంగళ వారం వసుపుల జిల్లా ఉన్నంత పాఠశాల ఆవరణలో హైదరాబాదులో జరిగే గోడపత్రికలు జడ్పిహెచ్ఎస్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం యుటిఎఫ్ పోరాటం చేస్తుందని తెలిపారు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రియాంక, లక్ష్మయ్య, బాదేపల్లి వెంకటయ్య, హరియా నాయక్, జయమని, ఇందిరాగాని, గౌతమి, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వాలీబాల్ టోర్నమెంట్

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ ఉమ్మడి మండలంలోని ఉడిత్యాల గ్రామంలో ఈనెల 11 .12 తేదీలలో జాతీయ యువజన క్రీడలను స్వామి వివేకానంద జన్మదిన సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఏ నరేందర్ ప్రథమ బహుమతి పదివేల16 రూపాయలు.ద్వితీయ బహుమతి 5 116 అందజేయనున్నట్టు తెలిపారు. గెలుపొందిన విద్య క్రీడాకారులకు ఈనెల 12వ తేదీన జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు బహుమతులు అందజేయనున్నట్లు ఆవుల నరేందర్ తెలిపారు.

ఎల్ఐసి క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఎల్ఐసి జీవిత బీమా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జీవిత బీమా కలిగి ఉండాలని భవిష్యత్ తరాలకు జీవిత బీమా ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి గండీడ్ మండలానికి చెందిన జడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి ,ఎంపీపీ మాధవి, రాజ్ కుమార్ రెడ్డి ,మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ సలీం ఫిదా గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు

క్రీడలతో యువకులలో ఐక్యత పెరుగుతుంది : జెడ్పీటిసి

నవతెలంగాణ- మిడ్జిల్

క్రీడలతో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువకులలో ఐక్యత చైతన్యం పెరుగుతుందని జెడ్పీటిసి శశిరేఖ బాలు, ఎస్సై రామ్ లాల్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మిడ్జిల్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ క్రీడా పోటీలన స్థానిక ఎంపీటీసీ గౌస్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అల్వాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఓటమిలో సమానంగా తీసుకోవాలని, ఓడిపోయిన వారు కృంగిపోవద్దని తెలిపారు. అంతకుముందు ఉదయమే రెండు కిలోమీటర్ల పరుగు పందెం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, నాయకులు సంపత్ కుమార్ ,సాయిలు,భాస్కర్, శ్రీనివాసులు ,కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య, ప్రధానోపాధ్యాయులు, రవికుమార్, ఏఎస్ఐ కాద్రి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షల్లో చాయిస్ ప్రశ్నలు పెంచాలి : ఎస్ఎఫ్ఐ



మహబూబ్ నగర్ : ప్రభుత్వం వచ్చే పది పరీక్షల్లో ఛాయిస్ ప్రశ్న సంఖ్య పెంచాలని వ్యాస రూప ప్రశ్నలను సెక్షన్ల వారిగా ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సహాయ సంచాలకులు అనసూయకి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో పదవ పరీక్షలలో మొదటిసారిగా పబ్లిక్ పరిక్షలు రాస్తున్న విద్యార్థులను మానసిక ఒత్తిడికి దూరం చేసే విధంగా టెన్త్ క్వశ్చన్ పేపర్లలో 30% చాయిస్ ప్రశ్నలుపెంచాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రానున్న పదవ తరగతి పరీక్షలు లో పేపర్లను కుదించి 6 పేపర్లు చేయడం ఆహ్వానించదగ్గ విషయం కానీ ఆబెక్టీవ్ ప్రశ్నలు 2 మార్కుల 3 మార్కుల ప్రశ్నలకు ఏలాంటి ఛాయిస్ ఇవ్వలేదని తెలిపారు. వ్యాసరూప ప్రశ్నలు కూడా ఇచ్చిన సమయంలో అన్ని రాయాలని పెట్టారని,.సెక్షన్లు చెయ్యలేదన్నారు..ఈ పద్ధతి వల్లన సిలబస్ మొత్తం ఒకే పేపర్ లో విద్యార్థులు రాయాలని సమయం సరిపోదన్నారు. ఇలా చేయడం మూలంగా విద్యార్థులు పరీక్ష అంటే కఠినంగా ఉంటుందని ఒత్తిడి గురైయే అవకాశం ఉందని వారు తెలిపారు. ప్రభుత్వం కౌన్సెలింగ్ చేస్తామని, కౌన్సిలర్స్ ను కేటాయిస్తామని చెప్పినా కూడా విద్యార్థులకు నష్టం జరిగే అవకాశం ఉంది. గత సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ అనుభవం ఉంది.కావున తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని ఛాయిస్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నందు, బాలకృష్ణ, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు

ప్రగతి భవన్ ముట్టడిస్తాం : బీఎస్పీ

జడ్చర్ల : ప్రభుత్వం రాష్ట్రంలో ని గ్రామ పంచాయితీ నిధుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేదంటే ప్రగతి భవన్ ముట్టడిస్తామని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎడ్ల బలవర్ధన్ గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో ప్రజాసంఘాల నాయకులతో కలిసి బహుజన సమాజ్ వాది పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం,నిధులు స్టేట్ ఫైనాన్స్ నిధులను, సకాలంలో గ్రామపంచాయతీ లకు విడుదల చేయకపోవడం వల్ల, గ్రామ సర్పంచులు అప్పులు చేసి మరి గ్రామపంచాయతీలో, పార్కులు శ్మశాన వాటికలు, నిర్మాణం పూర్తి చేసి, నిధులు విడుదలయితే అప్పులు తీరుద్దామని, ఎదురుచూస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గ్రామ పంచాయతీల బకాయిలను విడుదల చేసి, గ్రామీణ అభివృద్ధికి తోడ్పడాలని, లేనియెడల, ప్రగతి భవన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోప్రజాసంఘాల నాయకులు బూరుగుపల్లి, కృష్ణ యాదవ్, భాగీ కృష్ణయ్య,లీడర్ శ్రీను, గంగాపూర్ భీమరాజ్, శా గంటి రఘు, శివ పాల్గొన్నారు.

చెక్కులందజేత

బాలానగర్ : 14మందికి సీఎం సహయనిది చెక్కుల పంపిణీ. బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కపడుకుంటాం.కొన్ని రోజుల క్రితం మృతి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త నాగా నర్సింహులు కుటుంబానికి మంగళవారం రూ.2.00 లక్షల చెక్కు అందచేత. నవాబుపేట్ మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన (94) మంది లబ్దిదారులకు సుమారు కోటి రూపాయల విలువైన కళ్యాణాలక్ష్మి, శాదిముబారక్ చెక్కులను గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. మంజూరైన రూ.2.00 లక్షల చెక్కును ఎంపీ. శ్రీనివాస్ రెడ్డి కలసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అందచేశారు.

'ప్రజా సమస్యలు తీరాలంటే ప్రజా పార్టీతోనే సాధ్యం'

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

దేశంలో ,రాష్ట్రంలో పార్టీలన్నీ అగ్రవర్ణ చేతుల్లోనే ఉన్నాయని,పేదలకు ఉచితంగా అందాల్సిన విద్య, వైద్యం కూడా కార్పొరేట్ శక్తుల ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయని ప్రజా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ఆరోపించారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్‌ని ప్రజా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నియామకం కావడంతో బీసీ నాయకులు శాలువాతో అజయ్ కుమార్ యాదవ్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, ఎడిసన్ శ్రీశైలం యాదవ్ ,వెంకటస్వామి, నర్సింహులు గోపాల్ ,వెంకటరాములు యాదవ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కొడుగల్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

జడ్చర్ల : మండల పరిధిలోని కొడుగల్ గ్రామంలో ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి గతో కలసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు ముందుగా గ్రామంలోని పలు వాడాల్లో నూతన సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అలాగే నూతన మహిళ సంఘ భవనం, ఎస్సి కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్, అంగన్వాడీ సెంటర్ కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు భూమి పూజ చేశారు.జిల్లా పరిషత్ పాఠశాల కొడుగల్ ఆవరణలో బిగ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి 10వ తరగతి విద్యార్థుల క్విజ్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, నాయకులు ఇంతియాజ్,నవీన్, రామ్మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ దానిష్, డైరెక్టర్ కొంగలి నాగరాజు, బుక్క మహేష్, శశికిరణ్ పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగకు నీతికి కటకట ?

- రాకుండా చర్యలు చేపట్టిన బాలానగర్ సర్పంచ్.

నవతెలంగాణ-బాలానగర్



బాలానగర్ మండలంలోని జిల్లాలో మిషన్ భగీరథ నీళ్లు ఈనెల 1వ తేదీ నుండి 10 తేదీ వరకు త్రాగునీటికి ఇబ్బంది కలుగుతుందని గతంలోనే గ్రామంలో చాటింపు వేసినట్లు వారు తెలిపారు. మిషన్ భగీరథ నీరు సక్రమంగా రాకపోవడంతో ఆయా గ్రామాల సర్పంచులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తు న్నట్లు బాలానగర్ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి అన్నారు. గ్రామపంచాయతీకి చెందిన బోర్ పైప్ లైన్ లీకేజీ కావడంతో ఇబ్బందులు పడుతూ కనీసం సంక్రాంతి పండగకు ప్రజలచే బూతు మాటలు రాకుండా ఉండేందుకు ట్యాంకర్ల ద్వారా గల్లి గల్లి నీటిని సరఫరా చేస్తూ బ్యాంకు సమీపంలో ఉన్న బోర్ పైప్ లైన్ లీకేజీ కావడంతో మంగళవారం కారోబార్ జంగయ్య సర్పంచ్ అనుమతితో మంగళవారం మరమ్మతులు చేపట్టారు .కొత్త సంవత్సరం సంక్రాంతి పండుగకు ప్రజలు ఇబ్బంది పడకుండా త్రాగునీటి అందజేస్తామని సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి అన్నారు.

యువకులు క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ- జడ్చర్ల టౌన్

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జడ్చర్ల పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్పి రాములు ,తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి యువకులతో కలసి కాసేపు వాలీబాల్ క్రీడను ఆడారు, జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని యువ కులు క్రీడల్లో రాణించాలని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం యువకులకు క్రీడల్లో మంచి అవకాశాలు కల్పిస్తుంది, యువకులు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరో హించాలని అన్నారు. కార్యక్రమంలో జడ్చర్ల టౌన్ సిఐ రమేష్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్నోళ్ల నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నే గోవర్ధన్ రెడ్డి, సిఎల్ఆర్ సేవా సమితి అధ్యక్షుడు పర్వత రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

నేడు జాతీయ యువజన క్రీడా దినోత్సవం

నవతెలంగాణ- బాలానగర్.

రాజాపూర్ మండల కేంద్రంలో బుధవారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రాజాపూర్ మండల పోలీసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను బుధవారం ఉదయం 6:00 గంటలకు రాజాపూర్ మండల కేంద్రంలోని కుచ్చర్ కల్ రోడ్డులో నిర్వహించనున్నట్టు తెలిపారు. అలాగే మధ్యాహ్నం 12:00 గంటలకు రాజాపూర్ హైస్కూల్లో మండల స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తామని ఎస్సై వెంకట్ రెడ్డి కోరారు. ఇప్పటికే అన్ని యువజన క్రీడాకారులకు సమాచారం అందించినట్లు తెలిపారు.



మంత్రికి శుభాకాంక్షలు

నవతెలంగాణ - కొత్తకోట

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని కలిసి పలువురు నాయకులు వనపర్తి జిల్లా కేంద్రంలో శుభాకాంక్షలు తెలిపారు. మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రవణ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, జిల్లా యూత్ నాయకులు కె. శ్రీనివాస్ జీ, నరేష్ యాదవ్‌లు కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2023 సంవత్సరంలో మీ పాలన సుభిక్షంగా జరగాలని ఆకాక్షించారు. రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ మీ నాయకత్వంలో అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు.

'హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

కొత్తకోట : రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ కోరారు. సోమవారం కొత్తకోట లో హమాలీ కార్మిక సంఘం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 22 వరకు బెంగళూరులో సీఐటీయూ జాతీయ 17వ మహాసభలు జరుగను న్నాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలు హమాలీ కార్మికులకు వర్తింప జేయాలని కోరారు. కొత్తకోటలోని మున్సిపల్ కాంప్లెక్స్‌లో హమాలీ కార్మికులు విశ్రాంతి తీసుకునెందుకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో హామాలీ కార్మిక సంఘం అధ్యక్షులు కురుమన్న, యాదయ్య, వెంకటన్న ,మొగులన్న , లక్ష్మణ్, ఆశన్న, రమేష్, చిన్న మొగులన్న పాల్గొన్నారు.

'నిబంధనల ప్రకారం లేఅవుట్లు ఉండాలి'

నవ తెలంగాణ- వనపర్తి

ప్రభుత్వ నిబంధనలో ప్రకారం లేఅవుట్లు ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో లేఅవుట్ కమిటీ సభ్యులతో కలిసి లేఅవుట్లను పరిశీలించారు. ఎస్పీ కార్యాలయ సమీపంలోని రోడ్డు వెడల్పు పనులు, గణేష్ నగర్ ప్రాంతాలలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ మల్లయ్య, ఈ. ఈ. దేశ్య నాయక్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, విద్యుత్ ఏఈ, మున్సిపల్ ఏఈ, లైన్మెన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి ఘన సన్మానం

నవ తెలంగాణ - కొత్తకోట



తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ బండా ప్రకాష్ ముదిరాజ్‌ను తెలంగాణ ఉద్యమకారుడు టీజీ మహేష్‌ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. మంగళవారం భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఓ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సందర్భంలో మొదటి సారిగా దేవరకద్ర నియోజకవర్గానికి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యువత అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీను, యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లుడు జగన్, దాసరి సాయి,దాసరి శివ, భరత్, ఆంజనేయులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నవ తెలంగాణ-అమరచింత

సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అందజేశారు. మంగళవారం అమరచింత మండలంలోని కిష్టంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ చెన్నమ్మ భర్త కురుమన్న తండ్రి పోలన్న గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తరుణంలో స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పరామర్శించారు.సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తానని హామీఇచ్చారు. అదేవిధంగా సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.44 వేల చెక్కును ఆయనకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా కురుమన్న సీఎం,ఎమ్మెల్యే చిట్టెంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఎస్ ఏ రాజు, మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, గ్రామ అధ్యక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శి సుధాకర్ పలువురు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - శ్రీరంగాపూర్

మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు.. శ్రీరంగాపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నూతన సంవత్సర క్యాలెండర్‌లను మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీపీ గాయత్రి పృథ్విరాజ్, ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, జలీల్, లెక్చరర్ కురుమూర్తి, వార్డు మెంబర్ ఆంజనేయులు, మైనార్టీ అధ్యక్షుడు జావీద్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, చంద్రయ్య, మేకల రామకృష్ణ, మంగలి వెంకటేష్, కుమ్మరి రాజ, కుర్మయ్య, రాముడు, వెంకటేష్, రాముడు, కృష్ణయ్య, సూరయ్య, నాగశేషు, మహిళలు ,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీరోడ్డుకు భూమిపూజ

నవ తెలంగాణ - కొత్తకోట



కొత్తకోట మండలం రామనంతపురం గ్రామంలో మంగళవారం మండల ప్రజా పరిషత్ నిధుల నుంచి మూడు లక్షలతో సీసీరోడ్డుకు భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాలు అభివృద్ధిలో ముందున్నాయన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు ఎంపీపీ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, ఎంపీటీసీ పద్మమ్మ లక్ష్మారెడ్డి, సర్పంచ్ సంధ్య ఉశన్న, కౌన్సిలర్ అయ్యన్న, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవ తెలంగాణ - కొత్తకోట

కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.జనవరి 12వ స్వామి వివేకానంద 160వ జయంతి (యువజన దినోత్సవం) పురస్కరించుకుని కనిమెట్ట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ గాదం రాణి పరమేష్ తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 12వ న బహుమతుల ప్రదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

'తూ.. తూ...మంత్రంగా క్రీడా ప్రాంగణం'

నవతెలంగాణ- శ్రీరంగాపూర్

క్రీడా ప్రాంగణాలను తూ.. తూ...మంత్రంగా నిర్మించారని శ్రీరంగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గోవిందు ఆధ్వర్యంలో ఎంపీడీవో ,తహసిల్దార్, అబ్రహం లింకన్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా ప్రాంగణాలను వాడుకలోకి తీసుకురావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ స్థలంలో లక్షల కోట్ల ప్రభుత్వ ఖర్చుతో క్రీడా ప్రాంగణాలుఏర్పాటు చేసింది కానీఆ క్రీడా ప్రాంగణాలు వాడుకలో లేవు. చుట్టూ ముళ్ళ కంచ పిచ్చి మొక్కలు.కనీసం గుంతలను కూడా చదును చేయకుండా తూ..తూ...మంత్రంగా నిర్మించారని ఆరోపించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మద్దిలేటియాదవ్,మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, మండల కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం యాదవ్, గ్రామ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సోప్పరి రమేష్, సేరిపల్లి కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ అన్నా,మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చందు పాల్గొన్నారు.

'కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలి'

నవతెలంగాణ - ఆత్మకూర్

కార్యకర్తలు కలిసికట్టుగా పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. జనవరి 26న హాత్ సే హత్ మిలో కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ప్రారంభించిన భారత్ జోడయాత్ర జనవరి 26న ముగిస్తుందని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఐసీసీ అధికార ప్రతినిధి నాగరాజు గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి , పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు పరమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి గంగాధర్ గౌడ్ , మాజీ జెడ్పీటీసీ బాలకిష్టన్న, అమరచింత కాంగ్రెస్ నాయకులు అయూబ్ ఖాన్, విజయలక్ష్మి, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగునీటి రాకతో రైతుల్లో ఆత్మవిశ్వాసం : మంత్రి

నవ తెలంగాణ- వనపర్తి



సాగునీటి రాకతో రైతుల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి సమీపంలోని ఈదుల చెరువు నుండి మెట్పల్లి, రంగంగడ్డ, నందిమల్ల గడ్డ, మేగ్యాతండాలకు సాగునీరు అందించేందుకు రూ. 92 లక్షలతో ఎత్తిపోతల పథకాన్ని, రూ.8 లక్షలతో మెట్పల్లిలో నిర్మించిన రీడింగ్ రూమ్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే లక్ష్యం అన్నారు. మెట్ పల్లి మినీ ఎత్తిపోతల ప్రారంభంతో దాదాపు 2 వేల ఎకరాలకు లబ్ది చేకూరుతుందన్నారు. మెట్ పల్లి, రంగంగడ్డ, నందిమల్ల గడ్డ, మేగ్యాతండాల రైతుల పొలాలకు సాగు నీరు అందుతుందన్నారు. కాలువల ద్వారా నీళ్ల అందని ప్రాంతాలకు మినీ ఎత్తిపోతల పథకాలతో సాగునీరు అందిస్తున్నామన్నారు. చెరువులు, కుంటలు నింపి సాగునీరు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఈదుల చెరువు నుండి రూ.92 లక్షలతో మినీ లిఫ్ట్ ఏర్పాటు వేశామన్నారు. 5 చోట్ల నుండి 5 ప్రాంతాలకు సాగునీరు అందేలా ఏర్పాటు చేశామన్నారు. పట్టణ సమీపంలో ఉన్న రైతులు సాగునీటి రాకతో కూరగాయలు, ఆకుకూరల సాగు, పాడిపశువులతో ఆదాయం పొందుతున్నారని మంత్రి చెప్పారు. ఒక్క ఇంచు ఖాళీ లేకుండా పంటపొలాలను సాగు చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 65 మినీ ఎత్తిపోతల పథకాల ఏర్పాటు రాష్ట్రంలోనే రికార్డు సృష్టించామన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీఎస్ఆర్ నిధులతో ఎత్తిపోతలు పూర్తిచేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో వనపర్తిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ పంటల సాగు లక్ష్యం పూర్తి : కలెక్టర్



వనపర్తి : జిల్లాలో రైతులు ఆయిల్ పామ్ పంటలను సాగుచేస్తూ, లక్ష్యాన్ని పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను అభినందించారు. మంగళవారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగుపై ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 2,500 ఎకరాలలో రైతులు ఆయిల్ పామ్ తోటలను సాగుచేస్తూ, లక్ష్యాన్ని చేరుకున్నట్లు ఆమె తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో లక్ష్యాన్ని చేరినట్లు, ఈ సందర్భంగా ఆమె వారిని అభినందించారు. రైతులు రైతు వేదికలను సద్వినియోగం చేసుకోవాలని, సమావేశాలు ఏర్పాటు చేసి వారి సమస్యలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని ఆమె తెలిపారు. ఆయిల్ పామ్ రైతులకు వాట్స్ ఆప్ గ్రూప్ ఏర్పాటు చేసి, వారి సందేహాలను అధికారులు నివృత్తి చేయాలని ఆమె అన్నారు. త్వరలో కొత్తకోటలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయుటకు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఉద్యాన శాఖ అధికారి సురేష్ మాట్లాడుతూ జిల్లాలో 12 వేల ఎకరాలను ఆయిల్ పామ్ తోటలు పెంచుటకు స్థలాన్ని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో 3 వేల ఎకరాలకు మంజూరు చేయగా, 2,500 ఎకరాల్లో తోటలను ఏర్పాటు చేసి లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ విస్తరణ శాఖ అధికారుల సమన్వయంతో 3 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మరో పది రోజుల్లో 1040 ఎకరాల్లో మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని నర్సరీలలో 3 లక్షల 42 వేల నాణ్యమైన మొక్కలు అందుబాటులో వున్నట్లు ఆయన వివరించారు. సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు మన జిల్లా నుండి నాణ్యమైన మొక్కలను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ రామ్ మోహన్, ఎ. ఓ, రామ్ చందర్ రావు, ప్రి యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధికారి శ్రీ కుమార్, సురేష్ కుమార్, ఎ.డి. ఎ, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి : సీఐటీయూ



అమరచింత : నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఉద్యమిం చాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ రమేష్ అన్నారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని పాత బస్టాండ్ కూడలిలో సీఐటీయూ ఆధ్వర్యంలో జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏ బుచ్చన్న జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ మూడు సంవత్సరాలకోసారి జరిగే జాతీయ17 వ మహాసభలను జనవరి 18 నుంచి 22 వరకు బెంగళూరు పట్టణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు డీ.నరసింహ, ఎస్ రమేష్, కాకి శ్రీను, ప్రేమ్ కుమార్, రంగన్న, రాఘవేందర్, మైబు, ప్రభాకర్, జాంగిర్, నాగరాజు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : జనవరి 18 నుండి 22 వరకు సిఐటియు అఖిల భారత 17వ మహాసభలు బెంగళూరులో నిర్వహించనున్న సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో సిఐటియు జెండాను సిఐటియు వనపర్తి పట్టణ సీనియర్ నాయకులు జి. బాలరాజు ఆవిష్కరణ చేశారు. .అనంతరం సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు మహాసభల ప్రారంభ సూచికగా అందరితో ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. సిఐటియు ఐక్యత -



పోరాటం నినాదంతో ఏర్పడి అనుబంధాలతో నిమిత్తం లేకుండా సరళీకరణ- ప్రైవేటీకరణ-ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర ట్రేడ్ యూనియన్ లను, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ లను ఐక్యం చేసి ఐక్య పోరాటాల రథసారథిగా పనిచేస్తుందని అన్నారు. సిఐటియు మొదటి నుండి సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగా, కులోన్మాదానికి వ్యతిరేకంగా నికరంగా పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు గంధం మదన్, గోపాలకృష్ణ జిల్లా నాయకులు డి కురుమయ్య, రాబర్ట్ ,మద్దిలేటి, జి. కురుమయ్య, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర సర్వీసులకు అడ్డంకి

- సేవలు చేస్తుంటే అధికార పార్టీ అడ్డు
- సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి వితరణ
- పజలల్లో ఆదరణ చూసి నిర్వేదం

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



అమ్మ పెట్టదు... అడుక్కుతిననివ్వదు అన్నట్లుగా ఉంది. అధికార పార్టీ ఎమ్మెల్యే తీరు. మనది ప్రజాస్వామ్య దేశం. ఎవరైనా ఎక్కడైనా స్వచ్ఛందంగా సేవ చేసే హక్కు పౌరులకు ఉంది. అయితే కల్వకుర్తిలో మాత్రం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రజా సేవలకు అడ్డుపడుతున్నాడు. ప్రభుత్వం తరుపున ఆయన సంక్షేమ కార్యక్రమాలు చేయరు ఎవరైనా చేస్తే... అడ్డుకునే ప్రయత్నాలు చేయడం పట్ల జిల్లా వ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. రెండు రోజుల క్రితం ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి మండలాల పరిధిలో పేదలు, మధ్యతరగతి ప్రజల సౌకర్యార్థం కోసం ప్రముఖ ఎన్ఆర్ఐ ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆమనగల్ ప్రభుత్వా ఆస్పత్రిలో అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అవసరం లేకున్నా.. ఆస్పత్రి సందర్శించారు. ఆస్పత్రి ముందు నిలిపిన అంబులెన్సులు చూసి మండిపడ్డారు. స్వచ్ఛందంగా ఉచితంగా సేవలు అందిస్తున్న అంబులెన్సులు బయటకు పంపాలని ఆస్పత్రి వర్గాలకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్‌జివోల అంబులెన్సులు ఉండటమేమిటని ఆయన సిబ్బందిని ప్రశ్నించారు.ప్రభుత్వం సంక్షేమ పథకాల విషయంలో అడుక్కునేంత దయనీయ స్థితిలో ఏమీ లేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం ఆసుపత్రుల్లో అనేక వసతులు కల్పిస్తుంటే ప్రయివేటు అవసరం ఏమొచ్చిందని చెప్పడం వెనక ఆయన అసహనం కనిపిస్తోంది. అసలు ప్రభుత్వ కార్యక్రమాలలో అనేక ప్రయివేటు కార్యక్రమాలు చేస్తున్నారు. వాటిని సైతం అడ్డుకుంటారని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఐదుయ కోట్ల ఖర్చుతో ప్రభుత్వ పాఠశాలను నిర్మించారు. అది కూడా నేరమేనా... అని పలువురు ప్రశ్నిస్తున్నారు. తాడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఐదు ఎకరాల స్థలాన్ని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి ఉచితంగా ఇచ్చారు.ఇంకా తలకొండపల్లి ఉప్పల వెంకటేష్ వేల మందికి సొంత ఇంటి నిర్మాణం చేసి ఇచ్చారు. ఇక ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆమన్‌గల్, వెల్దండ, కడ్తాల్, కల్వకుర్తి, వంగూరు, ఊర్కొండ మండలాల పరిధిలో సుమారు రూ. 20 కోట్లు ఖర్చు చేశారు. సిసిరోడ్లు, పాఠశాలలలో కుర్చీల వితరణ,శుద్దనీటి కేంద్రాల ఏర్పాటు వంటివి అందజేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తన అక్కసు వెల్లగక్కకుండా ప్రజాస్వామ్య పద్దతిలో అభివృద్ధిని స్వాగతించాలి. లేనిచో ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు

నవతెలంగాణ - శ్రీరంగాపూర్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ సేవా భారతి ట్రస్ట్ సహకారంతో కళాశాల విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యులు అరుణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో బ్లడ్ గ్రూప్, రక్త దానం ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.సేవాభారతి ట్రస్ట్ కన్వీనర్ నవీన్ గౌడ్ మాట్లాడుతూ రక్తదానంతో ఇతరుల ప్రాణాలు కాపాడవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకట కృష్ణ, అధ్యాపకులు జమ్మన్నగారి కురుమూర్తి,గోపాల్, శ్రీధర్, సదయ్య, ఆశాజ్యోతి, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, శ్రీనివాస్, శ్రీదేవి, కృష్ణవేణి, సీనియర్ అసిస్టెంట్ సైదున్నిసాబేగం తదితరులు పాల్గొన్నారు.

'అర్చకుల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ - వీపనగండ్ల

ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకుల సమస్యలను పరిష్కరించాలని వనపర్తి జిల్లా ఆర్చక సంఘం అధ్యక్షులు పీవీ లక్ష్మీకాంతాచార్యులు అన్నారు. మంగళవారం మండలంలోని కల్వరాల ఆంజనేయ స్వామి ఆలయంలో మన ఊరు మన గుడి కార్యక్రమంలో భాగంగా అర్చకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్చకులకు ధూప దీప నైవేద్యాలకు ఇస్తున్న రూ. 2000లు అందడం లేదన్నారు. ఆలయ బాగోగులు పరిరక్షణ వంటి పలు సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో నటరాజు , రవీంద్రరావు ,బాలలింగయ్య , అర్చకులు ఉన్నారు

'జూడో అభియాన్' విజయవంతం చేయాలి

నవతెలంగాణ - వీపనగండ్ల

కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న హాత్ సే హాత్ జూడో అభియాన్ యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీరయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన జోడ యాత్రకి కొనసాగింపుగా రాష్ట్రంలో హాత్ సే హాత్ జూడో యాత్ర ఈ నెల 26 నుంచి నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల పెద్ద రాముడు , కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు శ్రీనివాసు , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

'రేషన్ బియ్యం తగ్గించడం సరైంది కాదు'



నవతెలంగాణ - అమరచింత / కొత్తకోట

రేషన్ షాపులలో బియ్యం తగ్గించడం సరైందికాదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. రాజు అన్నారు. మంగళవారం మదనపురం మండల కేంద్రంలో రేషన్‌షాప్‌లో ఒక వ్యక్తికి కిలో బియ్యం తగ్గించడాన్ని వ్యతిరేకిస్తూ తహసీల్దార్ నరేందర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో 14 రకాల నిత్యావసర వస్తువులను పేద ప్రజలకు రేషన్‌షాపుల్లోనే అందిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి పేద ప్రజలను ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చిరంజీవి, మన్యం, కేవీపీఎస్ నాయకులు వెంకట్, రాములు , చెన్నయ్య, వెంకటేష్ మొగిలన్న, దావీదు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ విడుదల

నవ తెలంగాణ - కొత్తకోట

కొత్తకోట మండలంలోని అమడబాకుల ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలైంది. 6వ తరగతితో పాటు 7-10 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారని ప్రిన్సిపాల్ శ్రీనివాసచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాల షెడ్యూల్ అన్ లెట్యన్ లో దరఖాస్తు జనవరి 10 నుంచి ఫిబ్రవరి 15 వరకు ఉంటుందని తెలిపారు. పరీక్ష ఏప్రిల్ 16, 2023 6వ తరగతికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 7-10 తరగతుల వారికి మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఫలితాల ప్రకటన మే 15న ఉంటుందని పేర్కొన్నారు. పరీక్ష ఫీజు జనరల్ విద్యార్థులురూ.200,బీసీ,ఎస్సీ, ఎస్టీ, వికలాంగ విద్యారులు రూ.125 ఫీజుగా చెల్లించాలని అమడబాకుల ఆదర్శ పాఠశాల ప్రధానాచార్యులు శ్రీనివాసాచారి తెలిపారు. విద్యార్థులు %http: // telanganams. cgg.gov.in% వెబ్‌సైట్ లో దరఖాస్తు చేయవచ్చని తెలిపారు.

కరాటే పోటీలలో విద్యార్థులకు బంగారు పతకాలు



నవ తెలంగాణ - కొత్తకోట

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీలోని చంద్ర గార్డెన్లో జరిగిన 12వ సౌత్ ఇండియన్ ఓపెన్ కరాటే వీబీపీ చాలెంజ్ కప్ చాంపియన్ షిప్ 2023 పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు కొత్త కోటకు చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొని బంగారు వెండి పథకాలు సాధించారు. బాలుర విభాగంలో అండర్ 07 సంవత్సరాల కటాస్ విభాగంలో రోహన్ బంగారు పతకం, అండర్ 08 సంవత్సరాల విభాగంలో రిక్కీ బంగారు పతకం, అండర్ 09 బాలికల సంవత్సరాల కటాస్ విభాగంలో స్నిగ్ధా ప్లోర బంగారు పతకం, సతీష్ రాజ్ వెండి పతకాలు సాధించినట్లు క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. అండర్ 10 సంవత్సరాల కటాస్ విభాగంలో భాను ప్రకాష్ గౌడ్, అన్వేష్, బంగారు పతకం, అండర్ 12 సంవత్సరాల విభాగంలో కటాస్ విభాగంలో సత్యరాజ్ బంగారు పతకం, ఆకాంక్ష సిల్వర్ మెడల్‌గా నిలిచారని తెలిపారు. కుమ్మితే విభాగంలో అండర్ 08 సంవత్సరాల కుమ్మితే విభాగంలో రిషిక్ యాదవ్ వెండి పతకం, అండర్ 10 సంవత్సరాల విభాగంలో ఎం విజయ్ కుమార్, సాయి దినేష్, బంగారు పతకాలు సాధించారని తెలిపారు. అండర్ 12 సంవత్సరాల విభాగంలో కే దుర్గాప్రసాద్ చారి,భాను ప్రకాష్‌యాదవ్ బంగారు పతకం సాధించారని క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. ఈ విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్స్ ఇంతియాజ్, సుమా, జహంగీర్, లను జడ్చర్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాస్టర్లను మెమోటోలతో అభినందించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలలో పథకాలు సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సీనియర్ కరాటే మాస్టర్స్ జాఫర్, సాదిక్, జీ. హరీష్ యాదవ్, మంజునాథ్, శివ రాజు, అంజి, రాఘవేంద్రలను అభినందించారు.

కేవీపీఎస్ క్యాలెండరావిష్కరణ

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పోలీస్ స్టేషన్ వద్ద కేవీపీఎస్ నూతన సంవత్సం క్యాలెండర్‌ను ఎస్సై మహేష్‌గౌడ్ ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ ,కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, మండల అధ్యక్షుడు శాంతన్న ,మండల నాయకులు చంద్రశేఖర్ , తేజ, ఖాజా పీర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్‌కు ఘన సన్మానం

నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట పీహెచ్‌సీ హెల్త్ సెంటర్ కు బదిలీపై వచ్చిన డాక్టర్ యాసియానా బేగంను మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుంత మౌనిక ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఉమ్మడి జిల్లా సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ఎంపీడీవో శ్రీపాద, రాణి, సమీర్ బీన్ హలీం, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసులు, పీఆర్‌డీఈ నాగేశ్వరరావు, పీఆర్ ఏఈ షబ్బీర్, సర్పంచులు వెంకట్రాంరెడ్డి, గోపాల్‌నాయక్, ఎంపీటీసీ సభ్యులు బుచ్చారెడ్డి, శేశిరెడ్డి, కౌన్సిలర్ అయ్యన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్ఐసీ కృష్ణయ్య గౌడ్, కో ఆప్షన్ సభ్యులు అద్వానీ శ్రీనివాసులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూత మన్నెంకొండ, కనిమెట్ట గ్రామ అధ్యక్షుడు కోటేశ్వర్ రెడ్డి, నాయకులు జములన్న, మేస్త్రి రామచంద్రయ్య రవి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అమరచింత : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మదగాని గొల్ల పెద్ద బుచ్చన్న మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి నాగరాజ్ గౌడ్ అక్కడికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ యాదవ్ తెలిపారు. మృతుడికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. టీపీసీసీ అధికార పత్రినిధి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శ్యాం కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు ప్రకాశం, కేజీ మహేందర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు విష్ణు, హనుమంతు నాయక్, కృష్ణా నాయక్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మన్నెంకొండ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - కొత్తకోట

కొత్తకోట మండల పరిషత్ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూత మన్నెంకొండ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీటు తినిపించారు. అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక,ఉమ్మడి జిల్లా సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మండల ఎంపీడీవో శ్రీపాద, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసులు, సర్పంచులు వెంకట్రాంరెడ్డి, గోపాల్ నాయక్, ఎంపీటీసీ సభ్యులు బుచ్చారెడ్డి, శేశిరెడ్డి, కౌన్సిలర్ అయ్యన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్ఐసీ కృష్ణయ్య గౌడ్, కో ఆప్షన్ సభ్యులు అద్వానీ శ్రీనివాసులు, కనిమెట్ట గ్రామ అధ్యక్షుడు కోటేశ్వర్ రెడ్డి, నాయకులు జములన్న, మేస్త్రి రామచంద్రయ్య, రవి పాల్గొన్నారు.

మహనీయుల మల్టీకలర్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - కొత్తకోట /పానగల్

మదనపురం మండల కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ జిల్లా కమిటీ రూపొందించిన మహనీయుల మల్టీకలర్ క్యాలెండర్‌ను ఎస్సై మంజునాథ్ రెడ్డి, తహసీల్దార్ నరేందర్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వెంకట రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు.పానగల్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ లో మహనీయుల మల్టీకలర్ క్యాలెండర్‌ను ఎస్సై నాగన్న ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జగదీష్, కేవీపీఎస్ నాయకులు చెన్నయ్య, వెంకటేష్, మొగులన్న, నాగన్న, ఆజయ్, మన్నెం , కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు భగత్, కేవీపీఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు జీ. మల్లేష్ మల్లెపు నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు డీ. చంద్రశేఖర్, నాయకులు బరిగల మల్లేష్ , వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఆర్ నిరంజన్ , కేవీపీఎస్ మండల నాయకులు లక్ష్మణ్ మల్లెపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి

• సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్



నవతెలంగాణ -కందనూలు

పత్తికి ప్రైవేట్ వ్యాపారులు రూ. 7500 రూపాయలు మాత్రమే ధర ఇస్తున్నారని, దీంతో రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వం కనీసం గిట్టుబాటు ధర రూ. 10వేలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో తాసిల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. పత్తిపంటకు చాలా పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని తీరా చూస్తే పత్తిని అమ్మితే కనీసం పెట్టుబడి డబ్బులు రైతులకు రావడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం రైతులపై వివక్షత చూపిస్తున్నాయన్నారు. ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు కనీస ధర రూ. 10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చే రైతుబంధు ఏమాత్రం కూడా సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించినప్పుడే రైతుల అభివృద్ధి చెందుతారన్నారు. ప్రభుత్వం వెంటనే పత్తి ధర పదివేల రూపాయలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు సుభాష్, నరేందర్‌రెడ్డి, శివరాం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం



నవ తెలంగాణ- కొల్లాపూర్

ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని తాసిల్దార్ రమేష్ అన్నారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. కార్యాలయం చెట్ల రక్షణ కోసం చుట్టూ సిమెంట్ కాడీలు తీగతో ఫినిషింగ్‌చేసి గేటు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి స్థలం ఆవరణలో మొక్కలు నాటుకోవాలని మొక్కలు నాటడంతో ఇంటిలోకి దుమ్ము ధూళికణాలు రాకుండా అడ్డుకుంటాయన్నారు. ఇంటి పరిసరాలను చల్లగా ఉంచుతుందని ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. వేసవికాలంలో వేడి తగ్గించేందుకు దోహద పడుతుందని, అంతే కాకుండా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో ప్రకృతి సమతుల్యతులను కాపాడుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గోవింద్‌రెడ్డి, ఆర్ఐ జానయ్య, సర్వేయర్ సిబ్బంది స్వామి, నాగరాజు ఉన్నారు

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

- ఎంపీటీసీ సుమలత

నవతెలంగాన -పెంట్లవెల్లి

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం మని ఎంపీటీసీ బైరోజు సుమలత శేషు అన్నారు. పెంట్లవెల్లి గ్రామానికి చెందిన పుల్లమ్మ ఆరోగ్యం బాగలేక పోవడంతో హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం రూ. 26500 రూపాలయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు రమణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలన

నవ తెలంగాణ-కోడేరు

మండలంలోని బావాయిపల్లిలో మంగళవారం డ్రైనేజీ నిర్మాణ పనులను మండల ఎంపీపీ కొండ రాధా సుధాకర్‌రెడ్డి పరిశీలించారు. సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతతో నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాబాయిపల్లి సర్పంచ్ కర్రెమ్మ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

సామాజిక తనిఖీపై గ్రామ సభలను నిర్వహించాలి

• ఎంపీడీవో కరుణశ్రీ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ జరుగుతుందని, ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో విధిగా గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీవో కరుణశ్రీ సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలకు ఆమె హాజరై ప్రజాప్రతినిధులకు పంచాయతీ కార్యదర్శులకు సూచనలు సలహాలు ఇచ్చారు. గతంలో ఆయా గ్రామాల్లో ఉపాధిహామీ పథకంకింద చేపట్టిన పనులను క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీ సిబ్బంది పరిశీలిస్తున్నారని వాటి వివరాలను గ్రామసభలు నిర్వహించి గ్రామసభలలో ఆయా గ్రామంలో చేపట్టిన ఉపాధిహామీ పనుల వివరాలను వెల్లడిస్తారని అన్నారు. మరికల్, గోరిట, బుద్ధసముద్రం, అమ్మపల్లి, బాజీపూర్, కోడ్‌పర్తి గ్రామాల్లో ఉపాధిహామీ పనులపై గ్రామసభలు ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

గిరిజన యువతకు క్రికెట్ కిట్ అందజేత




నవ తెలంగాణ -వెల్దండ

మండల పరిధిలోని కుందారంతాండా గిరిజన యువతకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన క్రికెట్‌కిట్‌ను కుందారం సర్పంచ్ కవిత నరేందర్, ఉపసర్పంచ్ కోటి లు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యతఫౌండేషన్ సభ్యులు జగన్, మహేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్య.. బంధువుల ఆందోళన

నవతెలంగాణ- బల్మూరు

మండల పరిధిలోని జెఎంజె ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న ఆకాష్ (15) అనే విద్యార్థి పాఠశాల పక్కన ఉన్న చెట్టుకు ఉరేసుకుని మంగళవారం మృతిచెందిన సంఘటన చోటు చసుకుంది. ప్రైవేటు పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంతో తమ కుమారుడు మరణించాడని తల్లి మణెమ్మ బంధువులు అచ్చంపేట నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిపై పాఠశాల ఎదుట రాస్తారోకో చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. బంధువులు మాత్రం పాఠశాల ముందు ఆందోళన కార్యక్రమం కొనసాగిస్తూ తమకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థి మృతికి పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.



సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవ తెలంగాణ- వెల్దండ



మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీ తునికి బండ తండాకు చెందిన వడ్త్యావత్ విజయకుమార్ పేరిట మంజూరైన రూ. 52వేల సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్సీ నారాయణరెడ్డి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. విజయకుమార్ అనా రోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి చికిత్స చేయించుకొని ఆ ఆస్పత్రి బిల్లుల సాయంతో సీఎం సహ యనిధికి గ్రామ బీఆర్ఎస్ యువ నాయకులు కేశమల్లకృష్ణ, ఎమ్మెల్సీ కసిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సీఎం సహాయనిధి ద్వారా వచ్చిన చెక్కును బాధి తుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాల్యానాయక్, రమేష్ నాయక్, ఛత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమాలను చేరువ చేయడమే లక్ష్యం



• సమస్యల పరిష్కారానికి గుడ్ మార్నింగ్ నాగర్ కర్నూల్
• ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి
• కొత్తకుంట, గట్టోడిక కాల్వపనులు ఏర్పాటు

నవతెలంగాణ-తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేసి, గ్రామాల్లో మిగిలిపోయిన సమస్యల పరిష్కారానికి గుడ్ మార్నింగ్ నాగర్ కర్నూల్ కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలపరిధిలోని గట్టు, నెల్లికుదురు గ్రామంలో గుడ్ మార్నింగ్ నాగర్‌కర్నూల్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇండ్లులేని నిరుపేదలకు నెలలోపు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రజా సమస్యలను వారి వద్దకే వెళ్లి తెలుసుకుని ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలో ఉదయం నుంచి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తమ ఇంటికి రావడంపై ప్రజలు మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికి తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. గతంలో ఎవ్వరూ కూడా ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదని తమకున్న సమస్యల పరిష్కారంకోసం ఎమ్మెల్యే తమ వద్దకు వచ్చి అడిగి తెలుసుకుని పరిష్కారం చేస్తుండడం ఎంతో ఆనందించదగిన విషయమని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్య లన్నింటినీ తెలుసుకొని సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలను పరిష్కరిం చనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాలను సద్వినియం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. గ్రామంలో ఉన్న కొత్తకుంట, గొట్టోడిక కాల్వపనులను ఏర్పాటుచేస్తానని ప్రజలకు హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ రఘునందన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హన్మంతరావు, ఎంపీపీ కొమ్ము మధు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదుల నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాసులు, రైతుబంధు మండలాధ్యక్షుడు జి మాధవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యా దయ్య, సర్పంచ్ సుగుణ బాబుగౌడ్, ఉప సర్పంచ్ తిరుపతయ్య, ఎంపీటీసీలు, ఆర్ రమేష్, లింగమయ్య శివారెడ్డి, ఎంపీడీవో చెన్నమ్మ ఎంపీవో వెంకట్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చంద్రారెడ్డి, వార్డుసభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫస్ట్ ఎయిడ్‌పై విద్యార్థులకు అవగాహన

• రెడ్ క్రాస్ సెక్రటరీ సీ రమేష్ రెడ్డి

తెలంగాణ - కొల్లాపూర్ రూరల్



లక్ష్మి నరసింహస్వామీ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సింగోటంలో జిల్లా పరిషత్ పా ఠశాలలో ఫస్ట్ ఎయిడ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రెడ్‌క్రాస్ సెక్రెటరీ సీ. రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 15నుంచి 21 వరకు జరగబోయే బ్రహ్మోత్సవాల్లో పలుసేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలలో జూ నియర్/ యూత్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ , జిల్లా రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ సూచనలతో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి/రెడ్ క్రాస్ చైర్మన్ డా.కె. సుధాకర్‌లాల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌ కర్యం కలుగకుండా సేవలు అందించేందుకు పక్క ప్రణాళికతో 50మంది యూత్/జూనియర్ రెడ్‌క్రాస్ వాలంటీర్లకు ట్రైనింగ్ ఇచ్చి అందుబాటులో ఉంచామని తెలిపారు. అనంతరం టెంపుల్ ఆవరణలో రెడ్‌క్రాస్ స్టాల్ నిర్వహణకు స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్/జూనియర్ రెడ్‌క్రాస్ కో -ఆర్డినేటర్ రమణ, జిల్లా యూత్ కన్వీనర్ డీ. కుమార్, జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు రామ్మోహన్, కృష్ణారావు, పాఠశాల ప్రధానో పాధ్యాయుడు, కొల్లాపూర్ తాలూకా కమిటీ సభ్యులు శ్రీకాంత్, పాఠశాల కన్వీనర్ మహేష్ పాల్గొన్నారు.

రూ. లక్షా రుణమాఫీ అమలు చేయాలి

• జాతీయ బీసీ సంఘం రైతు విభాగం అధ్యక్షుడు నిరంజన్ యాదవ్



నవ తెలంగాణ -కందనూలు

జిల్లా కేంద్రంలో జాతీయ బీసీసంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో మంగళవారం బీసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ సంఘం రైతు విభాగం అధ్యక్షుడు నిరంజన్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన రూ. లక్షా రుణ మాఫీ అమలు చేయాలని నిరంజన్ యాదవ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరు నెలలకు ఒకసారి రైతుబంధు డబ్బులు రైతు ఖాతాలో జమ చేసినప్పటికీ రైతుబంధు డబ్బులు బ్యాంక్ అధికారులు ఇదివరకు తీసుకున్న బాకీ వడ్డీపాత బకాయిల అప్పు కింద జమ చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయకపోవడంతో రైతుబంధు డబ్బులు పాత బకాయిల కింద బ్యాంక్ అధికారులు జమ చేసుకుంటున్నారని రుణమాఫీ చేయకపో వడంతోఈ దుస్థితి నెలకొందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం మూడున్నర సంవత్సరాల కిందట ఇచ్చిన రుణమాఫీ హామీ నేటికీ అమలు చేయకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిర్లక్ష్యానికి నిదర్శనంగా రైతు వ్యతిరేకిగా భావించాల్సి వస్తుందన్నారు. వెంటనే రుణమాఫీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్లనిరంజన్, జిల్లా కన్వీనర్ ఎం రవీందర్‌గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, తిరుపతయ్య వెంకటేశ్వర్లు, పరమేష్ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం విజయవంతం చేయాలి

• ఆదనపు ఎస్పీ రామేశ్వర్ రావు

నవతెలంగాణ- కందనూలు



ఈనెల 1 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం విజయవంతం చేసేందుకు లైన్ డిపార్టెంట్‌లందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదనపు ఎస్పీ రామేశ్వర్‌రావు సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆపరేషన్ స్మైల్ జిల్లాస్థాయి సమన్వయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. జనవరి ఒకటోతేదీ నుంచి 30 వరకు నిర్వహించే ఈ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమానికి జిల్లాలో మూడు రెస్క్యూ టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి టీంలో ఒక ఎస్సై ఇద్దరు కానిస్టేబుల్‌లో ఒక మహిళ కానిస్టేబుల్ ఉంటారని వీరితోపాటు లేబర్ డిపార్ట్మెంట్ నుంచి బాలల పరిరక్షణ విభాగం నుంచి వ్యక్తులు ఉంటారన్నారు. ఈసారి లైన్ డిపార్ట్మెంట్‌లతో సమన్వయం చేసుకొని మరింత పకడ్బందీగా రెస్క్యూ ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారిణి ఇన్చార్జ్ దమయంతి, డీఈవో గోవిందరాజులు, సంక్షేమ శాఖ అధికారి అనిల్‌ప్రకాష్, డీసీపీవో నిరంజన్, సీడబ్ల్యూసీ చైర్మన్ లక్ష్మణ్‌రావు, రామకృష్ణ పాల్గొన్నారు.

సామర్థ్యాల పెంపు బాధ్యత ఉపాధ్యాయులదే

• డీఈవో గోవిందరాజులు

నవ తెలంగాణ - కందనూలు

విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలతో పాటు తరగతికి సంబంధించిన అభ్యర్థన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ మండలంలోని నాగనూల్ ప్రాథమి కోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించగా ఆశించిన స్థాయిలో సామర్థ్యాలు లేకపోవడంతో ఉపాధ్యాయులపై డీఈవో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయుడు మంజూర్ అహమద్‌ను వివరణ కోరుతూ మెమో జారీ చేశారు. అందుకు గల కారణాలను మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థుల సామర్థ్యాలు పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను పరిశీలించి సూచనలు ఇవ్వడంలో విఫలం కాకూడదు అన్నారు. వచ్చే రెండు మాసాల్లో విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపరచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. డీఈఓ వెంట సెక్టోరల్ అధికారి సతీష్‌కుమార్, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర్ల శెట్టి ఉన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

తిమ్మాజీపేట: మండలంలో ఉన్న జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈవో శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గౌరవ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. 2023కొత్త సంవత్సరంలో ఉపాధ్యాయులందరూ ఉత్సహంగా పని చేయాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేసి జిల్లాలో మండలానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. పాఠశాలల్లో అమలవు తున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ అధ్యక్షుడు ఎండీ నసీర్, ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు హారిక, ఎండీ సమీర్, కో-శాధికారి లక్ష్మణ్, కార్యదర్శులు రాధాకృష్ణ, అశోక్, వెంకటేశ్వరమ్మ, కల్యాణి ఉపాధ్యాయులు అమరసింహ్మా నవీన్, అనిత, భాగ్యలక్ష్మి, కృష్ణవేణి, గీతాం జలి, ప్రసన్న కుమారి, వెంకటలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.



బాధితకుటుంబానికి చెక్కు అందజేత



నవతెలంగాణ- తెలకపల్లి

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భోగరాజు శ్రీనివాసులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పార్టీ తరఫున రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును మంగళవారం సాయంత్రం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకుడిని కోల్పోయిందని వారి కుటుంబానికి ఎల్లప్పుడు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, ఎంపీపీ కొమ్ము మధు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదుల నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాసులు, రైతుబంధు మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, ఎంపీటీసీలు ఆర్ రమేష్, లక్ష్మమ్మ, విజయలక్ష్మి, టౌన్ అధ్యక్షుడు బి సత్యం, ప్రధాన కార్యదర్శి బి రమేష్, పార్టీ సీనియర్ నాయకులు నరసింహ, సుందర్‌రెడ్డి, భాషమౌని రాములు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవ తెలంగాణ -వెల్దండ

మండల పరిధిలోని రాఘాయపల్లి గ్రామానికి చెందిన సామ చెన్నయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, పెద్దపూర్ సర్పంచ్ గోరటి శ్రీను, సర్పంచ్ అచ్చాలు రామస్వామి, వైయస్సార్ టీపీ కల్వకుర్తి నియోజకవర్గ కో -ఆర్డినేట్ అర్జున్‌రెడ్డి, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మెండే కొండల్ యాదవ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. చెన్నయ్య మృతదేహంపై పుష్పం ఉంచి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని అర్జున్‌రెడ్డికి రూ.3 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పవన్, మల్లేష్, రాజు, గణేష్, కొండల్, రాజశేఖర్, గిరి పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షలో చాయిస్ ప్రశ్నలు పెంచాలి



కోడేరులో..

నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని డీఈవోకి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. తారాసింగ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పదో పరీక్షలలో మొదటిసారిగా పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులను మానసిక ఒత్తిడికి దూరం చేసేవిధంగా టెన్త్ క్వశ్చన్ పేపర్లలో 30శాతం చాయిస్ ప్రశ్నలుపెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం రానున్న పదోతరగతి పరీక్షలో పేపర్లను కుదించి 6 పేపర్లు చేయడం ఆహ్వానించదగ్గ విషయం కానీ ఆబ్జెక్టివ్ ప్రశ్నలు 2 మార్కుల 3 మార్కుల ప్రశ్నలకు ఏలాంటి ఛాయిస్ ఇవ్వలేదన్నారు. ఈ పద్ధతితో సిలబస్ మొత్తం ఒకే పేపర్‌లో విద్యార్థులు పరీక్షలు రాయాలని సమయం సరిపోదన్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని ఛాయిస్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : మండలంలోని ఎంఈవో కార్యాలయంలో మంగళవారం కంప్యూ టర్ ఆపరేటర్ నాగేష్‌కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎం కార్తీక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పదో పరీక్షలలో మొదటిసారిగా పబ్లిక్ పరిక్షలు రాస్తున్న విద్యార్థులను మానసిక ఒత్తిడికి దూరం చేసేవిధంగా పదోతరగతి ప్రశ్నపేపర్లలో 30శాతం చాయిస్ ప్రశ్నలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్, వినోద్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని జైలును మంగళవారం జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సబిత ఆకస్మిక తనిఖీ చేశారు. ఖైదీలకోసం జైలులో కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. వంటశాలను సందర్శించి ఖైదీలకు అందిస్తున్న ఆహారం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి ఖైదీలతో మాట్లాడి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. తర్వాత ఖైదీల ఆరోగ్య వివరాలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఖైదీలకు ఉన్న హక్కుల గురించి మా ట్లాడారు.. ఫ్రీ లీగల్ ఎయిడ్, ఫోక్సో యాక్టు, లీగల్ సర్వీసెస్ యాక్టుల గురించి తెలు పుతూ 'ప్లీ బార్గనింగ్' గురించి ఖైదీలకు వివరించారు. ఆమె వెంట జైలు సూపరెండెంట్ నాగరాజ్ కోర్టు సూపరింటెండెంట్ దేవకి కోర్టు సిబ్బంది కేశవరెడ్డి తదితరులు ఉన్నారు.



నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ



మక్తల్: నిజాలను నిర్భయంగా రాసేపత్రిక నవ తెలంగాణ అని ఎమ్మెల్యే చిట్టెం అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నవ తెలంగాణ పత్రిక జర్నలిస్ట్ నరసింహ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించి మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన నవ తెలంగాణ పత్రిక పేద కూలి కార్మికుల కర్షకుల వైపు నిలబడి సమస్యలను ప్రజల అవసరాలను ప్రభుత్వానికి తెలపడంలో ముందుంటారని అన్నారు. నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు కృష్ణ మండల నాయకులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ - నర్వ

నవ తెలంగాణ దినపత్రిక 2023 నూతన సంవత్సర క్యాలెండర్ను ఎంపీపీ కే జయరాములు శెట్టి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద పత్రిక రిపోర్టర్ శంకర్తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పా త్ర పోషిస్తున్నాయని అన్నారు. నవతెలంగాణ దినపత్రిక నాడు ప్రజాశక్తితో మొదలుకొని నేడు నవ తెలంగాణ వరకు ప్రజల పక్షాన పోరాడుతూ ఎప్పటికప్పుడు వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతూ కొత్త ఒరవడికను సృష్టించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ టైపిస్టు శివరంజని, పంచాయతీ కార్య కార్యదర్శులు రాజ బాబు, గిడియన్, బాలస్వామి, ఈ పంచాయతీ ఆపరేటర్ శ్రీకాంత్, అటెండర్లు విజయ్, ఖాజా, వాచెమెన్ చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

20లోపు పనులు పూర్తి చేయాలి: కలెక్టర్



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయణపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ సముదాయం పనులు అన్ని రకాల మౌలిక వసతులతో ఈ నెల 20 లోపు పూర్తిచేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష కాంట్రక్టర్ను ఆదేశించారు. మంగళవారం సమీకృత మార్కెట్ సముదాయ పనులను మయాంక్ మిట్టల్తో కలిసి పనులను పరిశీలించారు. పనులలో వేగం పెంచాలని కూలీల సంఖ్య పెంచాలని అన్నారు. డిపిఆర్ ప్రకారము నిర్మాణాలు చేపట్టాలని నిరంతరం పనులు పర్యవేక్షించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నాణ్యతతో రాజీ పడద్దని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత మున్సిపల్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ - ధరూర్

జిల్లా కేంద్రంలోని నల్లకుంట కాలనీ ఉదయం అనుకోకుండా ప్రమాదం జరిగి గుడిసె కాలిపోయింది. ప్రమాదంలో రూ. రెండులక్షల నిత్యావసర వస్తువులు కాలిపోయాయి. ఈ విషయం తెలిసిన స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి బాధితుడి ఇంటికి వెళ్లి అక్కడ వారి పరిస్థితిని పరిశీలించారు. అధికారులతో మాట్లాడి తక్షణమే బాధిత కుటుం బాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం తరఫున తనవంతు సహాయ, సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బియస్ కేశవ్, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ నాగిరెడ్డి, మురళి, టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు పార్టీ నాయకులు మోబిన్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాసు హన్మంతునాయుడు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- గట్టు

మండలంలోని యువకుల ఆధ్వర్యంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు హన్మంతునాయుడు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాసు హన్మంతునాయుడును సన్మానం చేసి కేక్కట్చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన ప్రారంభించారు. వివిధ గ్రామాల నాయకులతోపాటు ప్రజలు పెద్దఎత్తున పాల్గొని బాసు హన్మంతు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపురం సర్పంచ్ ప్రవీణ్, సింగిల్ విండో డైరెక్టర్ సుధాకర్ గౌడ్, మాజీసింగిల్ విండో అధ్యక్షుడు నర్సన్న, గద్వాల్ టీఆర్ఎస్ నాయకులు ఎస్ రామునాయుడు, వెంకటన్న, రంగస్వామి, కాంగర్ తిమ్మప్ప, వెంకటేష్, వీరన్న, గురుస్వామి, లక్ష్మన్న, బజారి, రమేష్, కృష్ణ, ముని, జక్కి, ఆంజనేయులు, నర్సింహులు, రాముడు, మండల టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - ధరూర్

తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు .. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంది కంటి విజయ్కుమార్ సన్నిధిలో జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు కేశవరావు ఆధ్వర్యంలో జిల్లా కమిటీ, గద్వాల నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ట్రెజరర్గా అనిల్కుమార్, గద్వాల నియజకవర్గ ఉపాధ్యక్షుడిగా గోపాల్రెడ్డి, అల్లపాడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా చైతన్యకుమార్, నియోజకవర్గ సెక్రటరీగా చింతరేవుల మునిని నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అధ్యక్షుడు మణికుమార్, జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ రేపల్లె రాజు, సీసల వెంకటరెడ్డి, రాజు, తిరుపల తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు మంగళవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఉడ్మల గిద్ద గోపాల్ మాట్లాడుతూ.. దేశంలో నిరుద్యోగం ఓ వైపు, అధికధరలు మరోవైపుతో ప్రజలు బాధపడుతుంటే కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా వచ్చే బియ్యాన్ని ప్రతి వ్యక్తికి ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఒక కిలో తగ్గించాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తూ యథావిధిగా రేషన్ దుకాణం ద్వారా బియ్యంతో పాటు కేరళ ప్రభుత్వం అందిస్తున్న 14 రకాల నిత్యవసర సరుకులు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త రేషన్ కార్డుల కోసం నిత్యం ప్రజలు మీసేవ చుట్టూ తిరిగిన వెబ్సైట్ లేదని ప్రజలు రేషన్ కార్డుల కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాలప్ప, బాలరాజ్, మన్యం నరసప్ప తదితరులు పాల్గొన్నారు.



అంధత్వ నివారణకు 'కంటివెలుగు'



- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ - ధరూర్

అంధత్వ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ఈ నెల 18న ప్రారంభించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్యారడైజ్ ఫంక్షన్హాల్లో కంటివెలుగు సమీక్షసమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగాపాల్గొని మాట్లాడారు... అంతకుముందు కలెక్టర్ వల్లూరు క్రాంతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ రాములు, జెడ్పీ చైర్మన్ సరితా తిరుపతయ్య, ఢిల్లీ అధికార ప్రతినిధి మందా జగన్నాథం, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, డాక్టర్ అబ్రహంతో కలిసి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి విడత కంటి వెలుగుకార్యక్రమాన్ని విజయవంతం చేసి రెండో విడత కంటివెలుగు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 18న చేపట్టిం దన్నారు. చూపు తక్కువ ఉన్న వారికి పరీ క్షలు చేసిఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వందరోజుల పాటు జరిగే కంటి వెలుగు శిబిరాలలో గ్రామాలలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, అధికారులు సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో 255 పంచాయతీలు, 87 మున్సిపాల్టీ వార్డులు ఏక కాలంలో ప్రారంభిస్తారని, గ్రామ జనాబాను బట్టి గ్రామ, మండల స్థాయిలో ఒక ప్రణాళిక ప్రకారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 4:00 వరకు క్యాంపులలో వైద్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశలు ఉంటారని తెలిపారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 18 నుంచి వందరోజుల పాటు ఉచిత కంటి పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో 25 టీంలు ఏర్పాటు చేసినట్లు ప్రతి టీం అన్ని శిబిరాలను పర్యవేక్షిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం మహోన్న తమైనదని అన్ని అవయవాలు కన్నా కంటి చూపు ఉండటం అదృష్టమన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, జెడ్పీ వైస్చైర్మన్ సరోజమ్మ, జెడ్పీ సీఈవో విజయనాయక్, డీఎంహెచ్వో శశికళ, చైర్మన్ సాయిచంద్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, గ్రంథాలయ చైర్మన్, జిల్లా అధికారులు, వైద్యసిబ్బందిలు పాల్గొన్నారు.

చదువుపై ఏకాగ్రత పెంపొందించాలి

- సమయ పాలన పాటించకుంటే చర్యలు తప్పవు
- కలెక్టర్ కోయ శ్రీహర్ష



నవ తెలంగాణ - ఊట్కూర్

విద్యార్థుల చదువుపై ఏకాగ్రత పెంపుదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. మంగళవారం మండలంలోని పగిడి మారి, ఓబ్లాపూర్, ఊట్కూర్, కొల్లూరు, నాగిరెడ్డిపల్లి , గార్లపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుపై ఏకాగ్రతను పెంపొందించి వారికి విద్యపై మక్కువ వచ్చేటట్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పగిడిమరి గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ను పరిశీలించి పాఠశాలకు సమయానికి చేరుకో వాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, ఎఫ్ఎల్ఎస్ తొలిమెట్టులో నైపుణ్యం ప్రదర్శించేటట్లు చూడాలని, విద్యార్థులతో బోర్డ్ పై గుణింతాలు వేసి చేయించారు. ఆంగ్లంలో ఉన్న పదాలను తెలుగులో అర్థం అడిగారు. అలాగే కొన్ని వాఖ్యాలను బోర్డుపై రాసి విశ్లేశించాలని విద్యార్థుల ను ఆదేశించారు. విద్యార్థులు చదువులలో నైపుణ్యం కనబర్చకపో వడంతో కలెక్టర్ ఉపాధ్యాయులపై అసహనం వ్యక్తం చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రతిభ కనబర్చకపోతే వేటు తప్పదని ఉపాధ్యాయులను హెచ్చరించారు. విద్యార్థుల హాజరు పెంచడానికి తల్లిదండ్రుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఎంఈవో, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు ఓ పాఠశాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. అవసరమైతే మండల విద్యాశాఖాధికారి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులపై చర్యలు తప్పవని ఎంఈవో వెంకటయ్యను హెచ్చరించారు. గార్లపల్లిలో ఉపాధ్యాయుడు లేకపోవడంతో ఎంఈవోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఊట్కూరు, కొల్లూర్ అంగన్వాడీ కేంద్రంలో ఉన్న చిన్న పిల్లల రిపోర్ట్కార్డ్లలో వారి వివరాలను స్పష్టంగా నమోదు చేయాలన్నారు. అంకెలను గుర్తుపట్టేటట్లు వారికి నేర్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో గుడ్లు, పాలు, పప్పు బాలామృతంలు కేంద్రాలకు సరైన సమయంలో వస్తున్నాయా లేదా అనే విషయాలపై ఆరా తీశారు అంగన్వాడీ కేంద్రాలలో సర్వే లెక్క ప్రకారం విద్యార్థులు ఉండేటట్లు చూడాలన్నారు. గర్భిణులు, బాలింత వివరాలను పిల్లల వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో ,ఎంఈవో వెంకటయ్య, సీడీపీవో జయలక్ష్మి, ఏఈలు రఫి జగత్ చంద్ర, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగొద్దు : ఎస్పీ



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్పీ కార్యాలయంలో సీఐ, ఎస్ఐ, ట్రాఫిక్ పోలీసులకు ఎస్పీ మంగళవారం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా పకడ్బందీగా విధులు నిర్వహించాలని ట్రాఫిక్ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని రోడ్డు ప్రమాదాల నియంత్రణతో పాటు క్రమశిక్షణతో కూడిన ట్రాఫిక్ ని కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. షాపుల ముందర రోడ్డుపైన వాహనాలు పార్కింగ్ చేయకుండా ముందస్తు షాప్ యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు. ఆటోలలో పరిమితికి మించి విద్యార్థులను ఉల్లెలను ఆటోలో తరలించరాదని తెలిపారు. అధిక మొత్తం లో ఆటోలలో వస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో ట్రాఫిక్ రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు పోలీసు వారికి అందించాలని ఎస్పి కోరారు. ఈ సమావేశంలో సీఐ రవిబాబు, ఆర్ఎస్ఐ రామకృష్ణ, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ -గట్టు

మండల పరిధిలోని ఆలూరు, పెంచికలపాడు మధ్యలో సోమవారం రాత్రి సమాచారం మేరకు గద్వాల ట్రాన్స్ఫర్ట్, గట్టు ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో వెళితే తనిఖీ చేయగా పేకాట ఆడుతున్న 8మంది వద్ద రూ. 90, 610 రూపాయలు దొరికినట్లు ఎస్సై పవన్కుమార్ తెలియజేశారు. 8మందిని అరెస్ట్చేసి పోలీస్స్టేషన్కు తరలించినట్లు తెలిపారు.

అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై పర్వతాలు

నవతెలంగాణ - మక్తల్

ఎస్పీ ఆదేశాలమేరకు మండలంలోని కర్నిలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమ య పాలన, అమ్మాయిలు, మహిళలపై వేధింపులు, లీడర్షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తదితర విషయాలపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని, కొత్త వ్యక్తులను నమ్మరాదని ఎలాంటి వస్తువులు ఇచ్చిన తీసుకోరాదని ఎవరికైనా అనుమానం ఉంటే వెంటనే పోలీ సులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థులు సెల్ఫోన్లకి దూరంగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రఘువీర్, గ్రామ పెద్దలు, తయప్ప, పురుషోత్తం, పోలీస్ కళా బృందం సభ్యులు, ఏఎస్ఐ శ్రీదేవి, సురేందర్గౌడ్, శేఖర్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రతి రైతుకు పట్టాలివ్వాలి

- రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి
- సీపీఎం మండల కార్యదర్శి బీ. శివ వర్మ



నవతెలంగాణ - కొల్లాపూర్రూరల్

పోడు భూముల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి బీ శివవర్మ అన్నారు. మంగళవారం మండలంలోని సీపీఎం కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. నాగర్ కర్నూలు జిల్లాలో తరతరాలుగా పోడు భూములు నమ్ముకొని జీవిస్తున్న గిరిజనులకు తీరని అన్యాయం జరిగే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం 15 రకాల ఆధారాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. కేవలం శాటిలైట్ మ్యాపులు ఆధారంగానే సర్వేలు చేసి హ ద్దులను గుర్తిస్తున్నారని వాపోయారు. గ్రామంలో పెద్దల తీర్మానాలు తీసుకోవాలని చట్టం చెబుతున్న కనీసం పరిగణించట్లేదని అన్నారు. జిల్లాల్లో గ్రామ కార్యదర్శులు తప్పిదాలతో హక్కు పత్రాలు ఇవ్వలేదని, అదేవిధంగా ఇచ్చిన హక్కు పత్రాలను సైతం ఆన్లైన్లో పేర్లు ఎక్కించకుండా చేశారని పేర్కొన్నారు. జిల్లాల్లో గ్రామ సభలే నిర్వహించకుండా అటవీ అధికారి, గ్రామ కార్యదర్శి ఇద్దరు ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని పై కమిటీలకు పంపారని తెలిపారు. వాస్తవ సాగుదారులకు హక్కులు రాకుండా చేశారన్నారు. ఒక పోడు రైతుకు 10ఎకరాలలోపు హక్కులు కల్పిం చాలని చట్టంలో పేర్కొన్న నిబంధనలను పూర్తిగా కాలరాస్తున్నారని వివరించారు. పోడు భూములను సాగుచేస్తున్న గిరిజనులపై ఇతర కులాల ప్రజలపై అటవీశాఖ అధికారులు దాడులుచేసి అక్రమ కేసులు పెట్టి సరైంది కాదన్నారు. పోడు భూముల సమస్య పరిష్కరించే వరకు అటవీ అధికారులు పోడు భూముల జోలికి వెళ్లకుండా పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్క రించని పక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం మండల నాయకులు ఎండీ సలీం, మహమూద్ రామకృష్ణ , మధు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు ఉన్న దగ్గరకే రెవెన్యూ యంత్రాంగం



నవతెలంగాణ- కృష్ణ

భూ సమస్యలను స్థానికంగా వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశంతో జిల్లా పాలనధికారి ఆదేశాల మేరకు చేగుంటలో మంగళవారం గ్రామ రెవె న్యూ సదస్సును ఏర్పాటుచేశారు. మండల రెవెన్యూ అధికారులు ఉదయం 10గంటలకు ప్రారంభించి వివిధభూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించి వెంటనే పరిష్కరించేవిధంగా చర్యలు చేపట్టారు. గ్రామంలో మొత్తం 56దరఖాస్తులు వచ్చాయని తాసిల్దార్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ఇబ్బంది లేకుండా తమ సమస్యలను తమ గ్రామంలోనే పరిష్కరించే విధంగా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఈ సదస్సుఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శారద నాగప్ప, ఆర్ఐ అమర్నాథ్రెడ్డి, సర్వేర్ మల్లేష్, సీనియర్ అసిస్టెంట్ మదన్మోహన్రెడ్డి, వెంకటేష్ ఉన్నారు.

పప్పు శనగ సాగు పై అవగాహన



పంట సాగుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నవతెలంగాణ- అలంపూర్

ఎన్బీసీజీ 452 పప్పు సెనగ సాగుపై మంగళవారం ఖుషి కేంద్ర ఆధ్వర్యంలో లింగనవాయి గ్రామ రైతులకు మండల వ్యవసాయ అధికారిని అనిత అధ్యక్షతన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ఈ రకం విత్తనాలు పంటకాలం 95 రోజుల నుండి 105 ఉంటుందని, చీడపీడలను తట్టుకోగలుగుతుందని, జేజి ప్రత్యామ్నాయంగా ఈ రకం విత్తనాలను వినియోగించవచ్చునని, సరేసరి ఎకరానికి 10 నుండి 12 కింటాలు దిగుబడి వస్తుందని రైతులకు వివరించారు. అనంతరం ఈ రకం పంటలు సాగు చేస్తున్న పంటలు పరిశీలించి ఎన్బిసిజి రకానికి సంబంధించిన లక్షణాలను పరిశీలనాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు విజయ, ఏఈఓ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగం

నవతెలంగాణ -పెంట్లవెల్లి

మండల పరిధిలోని కొండూరు గ్రామంలో మంగళవారం వానాకానానికి సంబంధించిన పంట కోత ప్రయోగం డివిజనల్ గణాంకాల అధికారి జయ సుధ, వ్యవసాయ విస్తరణ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంటల యొక్క సాగు, దిగుబడి స్థితిగతులను అంచనా వేసే కార్యక్రమం చేశారు. దీని ద్వారా పంటల యొక్క దిగుబ డి గత సంవత్సరాలతో పోల్చి చూసి అంచనా దిగుబడి లెక్కచేసి ప్రభుత్వానికి నివేదిక అందజేసే కార్యక్రమం. అందుకు గాను కొండూరు గ్రామంలో రైతు పొలంలో మినుము పంటను కోత కోసి నూర్పిడి చేసి పంట దిగుబడి నివేదిక పంపించి నటుట్లు వారు తెలిపారు. ఈ కార్ర మానికి పెంట్లవెల్లి స్టాటిస్టిక్స్ ఆఫీసర్ విశ్వేశ్వర్, వ్యవసాయ విస్తరణ అధికారి సలేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

